# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమ వారం, మార్చి 18, 2013

పంతొమ్మిదవ సమావేశము, సంపుటము I, నంబరు. 4

నందననామ సం. ఫాల్గుణ శు. 7

**MONDAY, THE 18TH MARCH, 2013**
**NINETEENTH SESSION, VOLUME I, NO. 4**
**27TH PHALGUN, 1934 S.E.**

*****


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |

|  |  |  |
|---|---|---|
|  |  | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
|  |  | శ్రీ ఎస్. రామనరసింహం |
|  |  | శ్రీమతి టి. సత్యవేదకుమారి |
|  |  | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**సోమవారం, మార్చి 18, 2013**

**అధికార నివేదిక**

**విషయ సూచిక**

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
2. 2013-14 ఆర్థిక సంవత్సరానికి బడ్జెటు సమర్పణ (శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ఆర్థికశాఖామాత్యుల తరపున, శ్రీ సి. రామరచంద్రయ్య, గౌ. దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి)
3. 2013-14 ఆర్థిక సంవత్సరపు వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖామాత్యుల తరపున, శ్రీ డి శ్రీధర్‌బాబు, పౌరసరఫరాలు మరియు శాసన సభ వ్యవహారాల శాఖామాత్యులు).

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2013, మార్చి 18వ తేది, సోమ వారం

## పంతొమ్మిదవ సమావేశపు ఐదవ రోజు

## (సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

– – –

MR. CHAIRMAN: Today, I have received two adjournment motion notices.

The First Adjournment Motion Notice given by Sri Jalli Wilson Garu and others regarding need to discuss about the withdrawal of value added tax on clothes and the agitation by cloth merchants has been disallowed.

The Second Adjournment Motion Notice given by Sri Cherupally Seetha Ramulu Garu and others regarding need to discuss about the problem of Drinking Water Supply in villages has also been disallowed.

Sri C. RAMACHANDRAIAH: Sir, soon after presentation of Annual Financial Statement (Budget) for the Financial Year 2013-2014, with the consent of the august House, the Hon'ble Minister for Legislative Affairs, Sri D. Sridhar Babu will readout the policy statement on Agricultural Sector for 2013-2014.

MR. CHAIRMAN: With the consent of the august House and after presentation of the Budget, we can take-up Item No. IV as listed in the Agenda i.e., Policy Statement on Agricultural Sector for the financial year 2013-2014 by Sri D. Sridhar Babu, Minister for Legislative Affairs.

SRI C. RAMACHANDRAIAH: Sir, I am seeking the permission of this august House.

SRI M.V.S. SARMA (Srikakulam, Vijayanagaram, Visakhapatnam): (Addressing the Hon'ble Chairman) Sir, under which Rule, you have satisfied to suspend the Question Hour and permitted to take-up Presentation of Annual Financial Statement (Budget) for the Financial Year 2013-2014 at 10:26 am. మన సెక్యులర్ రాజ్యాంగంలో ఒక పర్టిక్యులర్ దీనికి సంబంధించి ప్రాక్టీస్ చేయడానికి, Budget is not connected to one particular set of believers. Sir, I am not objecting any thing. But, I want to know as to whether under which Rule you have permitted to take-up presentation of Annual Financial Statement (Budget) 2013-14 and I want that to go on record. The august House should honor the spirit of the Constitution and if you give a ruling that these things should be followed then it's a different question. I am not questioning anybody else. I am asking the Hon'ble Chair to answer my point.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లీ): సెక్యులరిజంలో ఏ మతం చెప్పేదైనా నమ్మకం మీద ఆధారపడి ఉంటుంది. శ్రీహరి కోట నుండి ఇస్రో శాస్త్రజ్ఞులు కూడా......... ప్రపంచ వ్యాప్తంగా ఒక నమ్మకం ఉంది అధ్యక్షా. సెక్యులర్ రాష్ట్రమే, కాని దీనిని ఒక ఇస్యూ చేసి, మంచి జరగడానికి శుభం పలకమంటే

ఇంకేదే అన్నట్టు. దయచేసి దానిలోకి పోకుండా మీయొక్క డిస్క్రిషన్‌కి వదిలేయాలనేది నాయొక్క విన్నపం.

SRI M.V.S SARMA (without Mike): I am asking the Hon'ble Chair to answer my question.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)ః అధ్యక్షా, ఎవరికైతే అభద్రత భావాలుంటాయో, ఎవరికైతే ఎక్కువ ఆకాంక్షలుంటాయో, వారు మాత్రమే ఇటువంటి మూఢనమ్మకాలకు పోతారు. బహుశ ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ అభద్రతతో, ఎక్కువ ఆకాంక్షలతో ఉంది కాబట్టి, మూఢ నమ్మకాలకు పోతుందేమో?

శ్రీ దానం నాగేందర్ ( ఖైరతాబాద్ ) ః అధ్యక్షా, మా దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ మంత్రి గారు ముందే చెప్పారు. We are seeking permission from the Hon'ble Chair and also from the Hon'ble Members of this august House. వారు అభద్రతా భావం ఉందని అంటున్నారు. దానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ జంకదు. మొదటగా పి.డి.ఎఫ్. మండలి సభ్యులు ఉ.10.26 గం.లకు ఎందుకు కేటాయించారని అడిగారు. ఎందుకంటే వారికి దేవుడు, దయ్యంమీద నమ్మకం ఉండదు. కాని మాకు కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. బడ్జెట్ అనేది చాలా ముఖ్యమైన విషయం. రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్సుకతతో చూస్తున్న సందర్భం. ఈ బడ్జెట్ ద్వారా రాబోయేటువంటి రోజుల్లో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రకమైన సంకేతాలు ఇస్తుంది? ఏ రకమైన సందేశాన్ని ఇస్తుంది? బ డ్జెట్ గురించి తెలుసుకోవాలని చాలా మంది టి.వి.ల ముందు కూర్చున్నారు.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, బడ్జెట్ అంటే ఏమిటో మాకు తెలుపుతున్నాడా? మాకు తెలియదా?

శ్రీ దానం నాగేందర్ ః అధ్యక్షా, మీ ద్వారా సభ్యులను కోరేది ఏమిటంటే, రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్సుకతతో ఉన్నారు కాబట్టి ఒక సమయం కేటాయించుకున్నాము. Sir, kindly permit us to present the Annual Financial Statement (Budget) for the Financial Year 2013-14 at 10:26 am. Soon after the presentation of Budget, Hon'ble Members are welcome to give their constructive suggestions at any time and those suggestions we will definitely welcome and consider.

ఉ 10.10

డాక్టర్ కె.నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) ః మా సభ్యులు ప్రశ్నించింది ఎవరి నమ్మకాలను కాదు. బడ్జెట్ అనేది నమ్మకం కాదు. బడ్జెట్ అనేది రాజ్యాంగం. భారత రాజ్యాంగంలోని ఒక నిబంధన ప్రకారం ఎగ్జిక్యూటివ్ లెజిస్లేచర్ అనుమతి లేకుండా డబ్బులు

ఖర్చుపెట్టకూడదు. మీరు యుపిఏ ప్రభుత్వంలో ఉన్నారు కనుక రాజ్యాంగాన్ని సవరించండి. ఈ బడ్జెట్ పెట్టడానికి ఒక సమయం కూడా నిర్దేశించాలని అనుకుంటే మీరు రాజ్యాంగంలో చేర్చితే మాకు అభ్యంతరం లేదు. మీరు చేర్చండి. కానీ రాజ్యాంగ ప్రక్రియను నమ్మకాలతో ముడిపెట్టకండి. మాకు నమ్మకాలు లేవని అన్నారు. కానీ మేము నమ్మకాలను, విశ్వాసాలను గౌరవిస్తాము. అయితే నమ్మకాలు, విశ్వాసం కన్నా రాజ్యాంగం గొప్పది. న్యాయమూర్తిగా ఉన్న ఒక వ్యక్తి సనాతన హిందూ ధర్మం ప్రకారమో, ఖురాన్ ప్రకారమో, బైబిల్ ప్రకారమో నడుచుకుంటారు. అతను కోర్టుకు వచ్చి సనాతన ధర్మం ప్రకారం, ఖురాన్ ప్రకారం, బైబిల్ ప్రకారం తీర్పులు చెప్పరు. భారత రాజ్యాంగం ప్రకారం, భారతదేశ శిక్షాస్మృతి ప్రకారం తీర్పులు చెపుతారు. అలాగే ప్రభుత్వానికి ఆ నిజాయితీ ఉండి ఉంటే ఉదయం తొమ్మిది గంటలకే సభ పెట్టి 9 నుం 10 గంటల వరకు ప్రశ్నోత్తరాల సమయం పెట్టమని చెప్పాలి. ఒక ప్రశ్న సభలో ప్రవేశ పెట్టాక అది సభకు చెందిన సొత్తు అవుతుంది. It is the property of the august House and certainly Government has no right to deny it. నా ప్రశ్న వస్తుందనే ఉద్దేశ్యంతో నేను ఉదయాన్నే ఏడు గంటలకు వెళ్ళి మొత్తం ఫ్లై ఓవర్లన్నీ తిరిగి వచ్చాను. మీరు ఫ్లై ఓవర్లు తిరగకండి. 10.26 ని॥ల తరువాతనే తిరగండి అని నిన్ననే నాకు చెప్పాల్సింది. మరి ఎందుకు చెప్పలేదు? మీరు ఆన్సర్ సర్క్యులేట్ చేశారు. ప్రశ్న సర్క్యులేట్ చేశారు. మరి ఒకవైపు బడ్జెట్ 10.26 ని॥లు అనుకున్నపుడు ప్రశ్నలు, సమాధానాలు ఎందుకు సర్క్యులేట్ చేశారు? సమాధానం చెప్పండి.

(అంతరాయం)

SRI C. RAMACHANDRAIAH (Rayachoti) : Sir, I think we are reading too much between the lines. Always presentation of Annual Financial Statements (Budget) stands on priority basis. It is neither ultra violates the Constitution nor against the Rules. Rule 156 says “The Annual Financial Statement or the Statement of the estimated receipts and expenditure of the State in respect of every Financial Year (Hereinafter referred to as "The Budget") shall be presented to the House on such day as the Governor may appoint”. We have requested the Governor and accordingly he has accepted it. Let us not read too much in the walls and don’t question the secular credentials of the Government.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ఎం.ఎల్.సిలుగా ప్రమాణం చేసినపుడు భగవద్గీత, బైబిల్, ఖురాన్ మూడు ఉంటాయి. ఎవరి నమ్మకాలతో వారు వాటితో ప్రమాణం చేస్తారు. నాగేశ్వర్ గారు అలా ఎలా చెప్తారు? మరీ ఇంటలెక్చువాలిటీ ఎక్కువ అయిపోతే ఇలాగే ఉంటుంది. Too much intellectual leads to too much things.

(అంతరాయం)

డాక్టర్ కె.నాగేశ్వర్ : గౌరవ భారత రాష్ట్రపతి గురించి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అన్న మాటలు నేను ఉదహరించాను. మీ నమ్మకాలు మీవి. మా నమ్మకాలు మావి. మీకు ఆ పట్టింపులు లేవా?

(అంతరాయం)

SRI C. RAMACHANDRAIAH: Sir, in advance they have been informed that Presentation of Annual Financial Statement (Budget) for the Financial Year 2013-2014 will be presented at 10:26 am.

(అంతరాయం)

శ్రీ గుండుమల తిప్పేస్వామి : మేధాతనము ఎక్కువ అయిపోయి మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ బి.మోహన్ రెడ్డి : ఈరోజు వచ్చే ప్రశ్నోత్తరాల సమయానికి రేపు మళ్ళీ అవకాశం ఇవ్వండి. వారు బాధపడకుండా రేపు ఇదే ప్రశ్నలు వచ్చేటట్లు చేయండి. మీరు రూలింగ్ చేయండి. అయిపోతుంది.

(అంతరాయం)

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : మేధాతనము ఎక్కువ అయిపోతే ఇలాగే అవుతుందని అనడం సరియైనది కాదు. వారిని విత్‌డ్రా చేయమని చెప్పండి. అది రికార్డు నుండి తొలగించండి. మీరు ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేయండి. అది మీ ఇష్టం సార్. You have to take the decision. వేరే తేదీకి వాయిదా వేస్తే సభ సజావుగా సాగుతుంది. ఇందులో పెద్ద రాద్ధాంతం అవసరం లేదు.

MR. CHAIRMAN: I draw the Attention of the august House. Leader of the House, Hon'ble Minister for Endowments, Sri C. Ramachandraiah has correctly answered that under Rule 156 they have taken the permission from the Governor and the Governor chosen the time at 10:26 am today for presentation of the Financial Budget. Even last year also, we have suspended three or four Questions and such questions were listed in the agenda for the next working day. As suggested by the Floor Leaders, the entire questions are postponed for next working day on priority basis.

SRI M.V.S SARMA: Sir, you have not answered my point. గవర్నర్‌గారు ఒకవేళ 10.26 ని॥లకు బడ్జెట్ పెట్టండి అని కమ్యునికేట్ చేసి ఉంటే, ఆ కమ్యునికేషన్‌ను సభలో పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

MR. CHAIRMAN: Leader of the House has gone on record that Governor has agreed and specified the time to present the Financial Budget for 2013-2014 at 10:26 am and there is no dispute on it.

SRI C. RAMACHANDRAIAH: Sir, Government has not defied the Hon'ble Chair, it has not defied the House. With the consent and permission of the Hon'ble Chair we are presenting the Budget at 10:26 am.

Sri M.V.S SARMA: Sir, I am not intending to block or do anything. మాకు బిజినెస్ అజెండా సర్క్యులేట్ చేసిన దానిలో ప్రశ్నోత్తరాలు అని ఇచ్చారు. రూల్ 40 కింద దానిని వాయిదా వేసే హక్కు మీకు ఉంది. మీరు వాయిదా వేసినట్లు ప్రకటిస్తే అది ఒక విషయం. 10.26 ని॥ అని సమయం పెట్టడం వెనుక హేతుబద్ధత ఏమిటో మాకు చెప్పండి. సభలో చర్చించాల్సిన అంశాల గురించి ఎప్పుడైతే అజెండాలో పొందుపరుస్తారో అది హేతుబద్ధంగా ఉండాలి. మా ప్రభుత్వ పద్ధతి ఇంతే, మేము సహేతుకంగా ఉండము, నిర్హేతుకంగానే ప్రవర్తిస్తామని అంటే అదే చెప్పమనండి. మీ ప్రభుత్వ పద్ధతి ఎలాంటిదో మేము అర్థం చేసుకుని ప్రశ్నించము. కాబట్టి అదైనా చెప్పమనండి.

MR CHAIRMAN: I am not allowing any discussion. I am going to take-up presentation of Annual Financial Statement (Budget) for the Financial Year 2013-2014 at 10:26 am. All the questions are postponed for the next working day on priority basis.

(Now, the House adjourned to meet again at 10:25 am)

(The House then adjourned at 10.19 a.m.)

ఉ. 10.20

**(AFTER BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 10-25 A.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

**SRI KAPILAVAI DILEEP KUMAR: Sir, The comments against Dr.K.Nageswar should be withdrawn. It is not appropriate to insult such a Member.**

**MR. CHAIRMAN: I will go through the records. All the Questions posted for today are postponed. Now, Sri C. Ramachandraiah, Minister for Endowments will present the Annual Financial Statement (Budget) for 2013-2014.**

శ్రీ సి. రామచంద్రయ్య ః గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారి తరపున 2013-14వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్‌ను శాసన మండలిలో ప్రవేశపెడుతున్నాము....

పేజి. నెం. 2లో పేరా నెం. 5 – "దీనికి సంబంధించిన ఏకీకృత, సమగ్ర వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళికా పత్రాన్ని, గౌరవనీయ సహచరులు, వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు విడిగా ప్రవేశ పెడతారు."

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కౌన్సిల్‌లో ఫలానా వారు ప్రవేశపెడతారనే ఒక వాక్యాన్ని ఇందులో వ్రాసి ఉంటే, బావుండేది. కనీసం శ్రీ సి. రామచంద్రయ్య గారు చదువుతారని అని వ్రాసి ఉన్నా బావుండేది.

శ్రీ సి. రామచంద్రయ్య : కౌన్సిల్‌లో శాసన మండలి వ్యవహారాల మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు వ్యవసాయానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. Already, I have such a permission that is the reason why I did not mention.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇలా వ్రాయడం వలన కౌన్సిల్‌కు కూడా ఒక గుర్తింపు వచ్చేది కదా...

SRI C. RAMACHANDRAIAH : Okay, I am ensuring that in future such things will not happen.

(సభ్యుల చప్పట్లు)

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, శ్రీశ్రీగారి కొటేషన్లు కాదు, శ్రీశ్రీ గారి ఆశయాలను నెరవేర్చమనండి.

డా. కె. నాగేశ్వర్ : శ్రీశ్రీ గారు రూలింగ్ పార్టీకి సంబంధించి మరొక పద్యం కూడా చెప్పారు. అధ్యక్షా, మీ అనుమతితో ఇంకొక కొటేషన్ కూడా చెపుతాను.... " కోట్లాది ప్రజల రాజ్యం, .... కోట్లాదుల రాజ్యం " అని శ్రీశ్రీ గారు అన్నారు.

***ఉ.11.30***

MR CHAIRMAN : Now the Policy Statement on Agriculture Sector.

SRI D. SRIDHAR BABU (Mandhani) : Sir, with the permission of the Chair, on behalf of Agriculture Minister Sri Kanna Laxminarayana garu, వారి తరపున ఈ అగ్రికల్చరల్ యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి ప్రసంగం చేయడం జరుగుతుంది. మొదటగా I seek your permission. వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికగా ఉండవలసిన దానికి బదులు

వ్యవసాయ బడ్జెట్ ప్రసంగం అని పుస్తకం మొదటి పేజీలో ఉంది. ఇది టైపోలాజికల్ మిస్టేక్‌గా గురించి, దీనిని వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికగా గుర్తించాలని మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇది వ్యవసాయ బోగస్ బడ్జెట్.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : సార్, ఇది బడ్జెటా లేకపోతే స్పీచా? ఇది వ్యవసాయ బడ్జెట్ అని మొదట్లో చెప్పారు. ఇప్పుడేమో, అది బడ్జెట్ కాదు అంటున్నారు. బడ్జెట్ కాకపోతే ఎందుకు చదవడం? అది బడ్జెట్టో కాదో చెప్పమనండి.

SRI K. DILEEP KUMAR: Sir, Rule 156 of procedure and conduct of Business in A.P. Legislative Council postulates presentation of Budget while Rule 157 postulates discussion on the Budget so presented.

మిస్టర్ ఛైర్మన్ : నేను అనుమతిని ఇవ్వడం కాదు. (addressing the Members of Opposition Parties) I have taken the consent of the House. సెక్రటరీగారు ఉదయం 9 గంటలకు నా దగ్గరకు వచ్చారు. I feel it is too late. I will take the consent of the House అన్నాను. మీరందరూ అభ్యంతరం చెప్పరని నాకు నమ్మకం ఉంది.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : బడ్జెట్ ప్రసంగంలో మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్, if It is not an Agricultural Budget and if it is a policy statement, then, how is he permitted to make the Statement? పాలసీ స్టేట్‌మెంట్‌ని మీరెలా అనుమతించారు? ఈ బడ్జెట్‌లో పొందుపరచినటువంటి ప్రతి శాఖ కూడా, వారి యొక్క సమర్ధమైనటువంటి ప్రణాళికతోనే ఇచ్చారనుకుంటున్నాము. ప్రతి స్టేట్‌మెంటు కూడా జనరల్ బడ్జెట్‌లో, ఒక సమగ్ర ప్రణాళిక ద్వారా వచ్చినటువంటి వాక్యమే అని మేము అనుకుంటున్నాము. దానికున్నటువంటి legal standards ఏమిటి. మీరు ఏ రకమైనటువంటి హోదాను అగ్రికల్చర్ బడ్జెట్‌కు ఇస్తున్నారు. If it is not a budget, then what kind of Statement is it? దానిపై ప్రత్యేకంగా చర్చించడానికి మీరు అనుమతి ఇస్తారా? తమరు చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్ : అజెండాలో లేనప్పటికీ కూడా ఈ విషయమై నేను ప్రత్యేకంగా ఆర్ధిక శాఖా మంత్రిగారిని, వ్యవసాయ శాఖామంత్రిగారిని, శాసన సభా వ్యవహారాల మంత్రిగారిని కలిసాను. There

appears to be some gap between the Officials and the Cabinet and then Cabinet to Senior Officials and again from Officials to Legislature Secretariat, particularly the Legislative Council. దానిని సవరించుకుందామని మంత్రిగారు నాకు చెప్పారు. ఉదయం 9 గంటలకు నేను స్వయంగా వెళ్ళి మంత్రిగారిని కలిసాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః సార్, మంత్రిగారి దగ్గరకు మీరు వెళ్ళడం ఏంటి? మంత్రిగారే మీ దగ్గరకు రావాలి.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు కూర్చోండమ్మా. ఉదయం ఆర్థిక మంత్రిగారు ఫ్లోర్ లీడర్లకు బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చారు. అక్కడకు వెళ్ళినపుడు మాట్లాడాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అక్కడ మాట్లాడానని చెప్పండి.

1.00 p.m

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానికసంస్థలు) ః సార్, తమరికి ఈరోజు ఉదయం చెప్పారు. నిన్నటి నుంచి టివి ఛానళ్లలో స్క్రోలింగ్ వస్తోంది. కౌన్సిల్‌లో జనరల్ బడ్జెటును సి. రామచంద్రయ్యగారు ప్రవేశపెడతారని, వ్యవసాయ బడ్జెటును శ్రీధర్‌బాబు గారు ప్రవేశపెడతారని స్క్రోలింగ్ న్యూస్ వస్తున్నాయి. వాళ్లు నిర్ణయాలు తీసుకున్నారు, ఆ నిర్ణయాలను కనీసం సభ ఛైర్మన్ గారికి కూడా తెలియజేయకపోవడమన్నది చాలా విచారకరమైన విషయం . ఏదైనా ఉంటే ఆ పేర్లను ఇందులో ఇన్‌కార్పోరేట్ చేసే ఉండే వాళ్లు కదా ! తర్వాత పబ్లికేషన్స్‌లో ఆ పేరు ఎక్కడా మనకు ఉండదు. ఫలానా వారు ఫలానా వారి తరపున బడ్జెటు ప్రవేశపెడతారని ఒక వర్డ్ కూడా ఉండే పరిస్థితి ఎక్కడా కనబడడం లేదు. మొట్టమొదటిసారిగా రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టారు, సంతోషం . రేపు జరిగే బడ్జెట్ చర్చలో, రెండు బడ్జెట్లకు వేరు వేరుగా చర్చకు సమయం కేటాయిస్తారా? ఇంతకు ముందు దిలీప్ కుమార్ గారు కూడా ఈ విషయం గురించి అడిగారు, that is a valid point. దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది.

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, List of Business లో నేను జనరల్ బడ్జెట్ ప్రజెంట్ చేస్తాననే విషయం ఉంది, అది మెంబర్స్ అందరికీ సర్క్యులేట్ అయింది. ఈ రెండు బడ్జెట్లకు సంబంధించి వేరు వేరుగా సమయం కేటాయించాలా అనే విషయాన్ని బిఏసిలో మాట్లాడి నిర్ణయం తీసుకుందాం .

MR. CHAIRMAN: Veerabhadra Rao garu, we will have meeting over this issue. You have raised a valid point. దాన్ని బిఏసి లో చర్చించి నిర్ణయం తీసుకుందాం . రెండు బడ్జెట్లకు సెపరేటుగా సమయం కేటాయించుకుని చర్చించాలా లేదా అనే విషయాన్ని బిఏసిలో నిర్ణయిద్దాం .

వ్యవసాయ బడ్జెటును శ్రీధర్‌బాబు గారు ప్రవేశపెట్టినా, చర్చకు రిప్లై ఇవ్వవలసింది వ్యవసాయ శాఖామంత్రి కాబట్టి వారిని కూడా సంప్రదిస్తే బాగుంటుంది. కమ్యూనికేషన్ రాలేదు తప్ప there is a bonafide intention on the part of Cabinet and Officials also. అయితే liaisoning తక్కువగా వుంది. మాకూ, మీకూ(ప్రభుత్వం) తక్కువగా వుంది, మీకూ – కేబినెట్‌కు తక్కువగా వుంది. కేబినెట్‌లో సీనియర్ అఫీషియల్స్‌కూ లేదు. కొంత సమన్వయం చేసుకోవాలి. Please, tell the Chief Minister, కొంత సార్టవుట్ చేసుకుంటే, we will co-operate. ఇంత జరిగినా కూడా మెంబర్స్ ఎంతో సానుభూతితో, right spirit తో ఉన్నారు. చాలా సంయమనం పాటించారు.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, చాలా సహనంతో విన్నాం .

మిస్టర్ ఛైర్మన్ః నర్సారెడ్డిగారూ, మీరంతా పెద్ద మనుష్యుల సభ అంటున్నారు . It is a matured experienced House. High level headed persons are here. I can appreciate you. We shall meet again at 10.00 a.m. on 20th, March, 2013.

(The House, then adjourned at 1.03 p.m. to meet again at 10.00 on Wednesday, i.e. 20-03-2013)

***